ప్రాజెక్టులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

ఘట్‌కేసర్ నుంచి పార్టీ శ్రేణులతో కలిసి మేడిగడ్డకు బయల్దేరిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మల్కాజిగిరి చౌరస్తా నుంచి మేడిగడ్డకు వెళ్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు

మేడిగడ్డకు తరలివెళ్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాయకులు

● మేడిగడ్డకు వెళ్లిన ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

ఘట్‌కేసర్/మల్కాజిగిరి/ఉప్పల్, మార్చి 1 : ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శుక్రవారం నియోజక వర్గం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మేడిగడ్డకు బయలుదేరి వెళ్లారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నగరం నుంచి ఘట్‌కేసర్ మీదుగా మేడిగడ్డకు బయలుదేరగా, ఆయన వెంట ఘట్‌కేసర్ నుంచి ఎమ్మెల్యే మల్లారెడ్డి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు.పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి,పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్,గ్రంథాల సంస్థ అధ్యక్షుడు దర్గ దయాకర్ రెడ్డి,ఘట్‌కేసర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, కొర్రెముల మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, ఘట్‌కేసర్ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, సీనియర్ నాయకులు డి.భిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి చౌరస్తా నుంచి..

ప్రాజెక్ట్‌ల విషయంతో కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి చౌరస్తా నుంచి ఛలో మేడిగడ్డకు ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి శ్రేణులతో కలిసి వెళ్లారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు తాగు, వ్యవసాయం అవసరాల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరాన్ని నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, పరశురాం రెడ్డి, రాములుయాదవ్, అనిల్‌కిశోర్, వెంకన్న, చిన్నయాదవ్, పరమేశ్, సూరి, గణేశ్, శ్రీనివాస్, గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నుంచి..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు శుక్రవారం మేడిగడ్డకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణభవన్ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో కలిసి బస్సులో మేడిగడ్డకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం

పీర్జాదిగూడ : ఛలో మేడిగడ్డ కార్యక్రమానికి వెళ్తున్న రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు శుక్రవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ జాతీయ రహదారిలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద స్వాగతం పలికిన కార్పొరేటర్లు, నాయకులు, పార్టీ శ్రేణులు.

డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్‌కలెక్టరేట్,మార్చి 1: మల్కాజిగిరి, కూకట్‌పల్లిలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవనాలకు స్థలాలు గుర్తించి, వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించాలని కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిగ్రీ కళాశాలలలో మౌలిక వసతులు, నిర్వహణపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని డిగ్రీ కోర్సుల్లో విద్యార్థుల శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. కార్యక్రమంలో కళాశాలలో ప్రిన్సిపాల్స్ అలివేలు, మంగమ్మ శైలాజా, సునీత, సుమలత, కోఆర్డినేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేందుకు కృషి చేస్తామని కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర డీజీపీ రవిగుప్తాతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికి లబ్ధి చేకూరుస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆరక్షడీవో హరిప్రియ, డీఈవో విజయలక్ష్మి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

చర్లపల్లి, మార్చి 1: డివిజన్ పరిధిలోని కుషాయిగూడలోని చాకలిబస్తీ తదితర ప్రాంతాల్లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఏఈ కీర్తి, స్థానికులతో కలిసి శుక్రవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించకపోతే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాల పెంపునకు కృషి

మాట్లాడుతున్న ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ అధ్యక్షుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి

మేడ్చల్, మార్చి 1 : విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ కృషి చేస్తుందని ఆ సంస్థ అధ్యక్షుడు బీవీఆర్ మోహన్ రెడ్డి, జాతీయ కార్యదర్శి ఆనంద్ ఖోట్, ప్రధాన కార్యదర్శి ధనుంజయ సింగ్, హైదరాబాద్ అధ్యక్షుడు విపుల్ సింగ్ అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం స్టీట్ కాజ్, ఎన్‌హెచ్ఆర్‌డీఎన్ సీఎంఆర్ విద్యా సంస్థల సహకారంతో విద్యార్థి నాయకత్వ శిఖరాగ్ర సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో 1700 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టీహబ్ సీఈవో శ్రీనివాస్ రావు, స్ట్రీట్ కాజ్ సీఈవో శృతిచంద్ర, సీఎంఆర్ సీఈవో అభినవ్ రెడ్డి, ఇన్వెస్కో గ్లోబల్ ఇన్విస్టిమెంట్ హెడ్ సుమిత్ర త్యాగరాజన్, ట్యూటోరియల్స్ పాయింట్ డైరెక్టర్ పునీత్ గోయల్, హెచ్ఆర్ రాపిడో వైస్ ప్రెసిడెంట్ అన్విత్, జంగారెడ్డి, అక్షిత్ పాల్గొన్నారు.

ప్రతిభ వెలికితీతకు హ్యాకథాన్‌లు దోహదం

హ్యాకథాన్ ప్రారంభంలో పాల్గొన్న సీఎంఆర్ సీఈవో అభినవ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీఏ నారాయణ

మేడ్చల్, మార్చి 1: ప్రతిభ వెలికితీతకు హ్యాకథాన్‌లు దోహదపడుతాయని సీఎంఆర్ విద్యా సంస్థల కార్యదర్శి చామకూర గోపాల్ రెడ్డి, సీఈవో అభినవ్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్‌లో 36 గంటల హ్యాకథాన్ శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 17రాష్ట్రాలకు చెందిన 160 ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 85 విద్యార్థి బృందాలు హ్యాకథాన్‌లో పాల్గొనడానికి ఎంపికయ్యాయని తెలిపారు. ఉత్తమ పరిష్కార ఆవిష్కరణలకు ప్రతిభ ఆధారంగా నగదు బహుమతి, ప్రశంసాపత్రాలను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఎంఆర్ సీఈవో అభినవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీఏ నారాయణ, హ్యాకథాన్ కన్వీనర్ హ్యాకథాన్ ఫెస్ట్ కన్వీనర్ సురేశ్ రామ్, సీర్ ఫ్యాకల్టీ, హెచ్‌వోడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక దారుఢ్యం

మేడ్చల్, మార్చి 1 : క్రీడలతో శారీరక, మానసిక దారుఢ్యం సాధ్యపడుతుందని మల్లారెడ్డి విద్యా సంస్థల సభ్యురాలు శలినీ మహేందర్ రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో రెండు రోజుల రాష్ట్ర స్థాయి క్రీడా సమ్మేళనం ఎన్‌వైజెస్ 2కే 24 పేరుతో నిర్వహించారు. ఈ పోటీల్లో 3వేల మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ రామాస్వామిరెడ్డి తెలిపారు. అనంతరం కళాశాలలో నూతనంగా నిర్మించిన క్రీడా కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యాయామ విద్య అధ్యాపకులు సురేశ్, కవిత, శ్రీకాంత్, పరమేశ్, హెచ్‌వోడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు సమాజాభివృద్ధికి కృషి చేయాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న షీటీమ్ డీసీపీ ఉష

ఘట్‌కేసర్,మార్చి1: మహిళలు అన్ని రంగాల్లో ముందుండి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని షీ టీం డీసీపీ ఉష సూచించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘట్‌కేసర్ మండలం అంకుషాపురం గ్రామంలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ మహిళా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి డీసీపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ రాధిక, వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, సీఐ గోవర్ధనగిరి, రాచకొండ షీ టీమ్ ప్రతినిధులు అర్చన, సావిత్రి, విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గాంధీనగర్ సమస్యలు పరిష్కరిస్తా...

కాప్రా, మార్చి 1: గాంధీనగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని కాప్రాడివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని గాంధీనగర్ బస్తీలో కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించి ఆయా ప్రాంతాల్లోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ పైపులైన్లను, తాగునీటి పైపులైన్లను ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్ల నిర్మిస్తామని, బోరును రిపేరు చేయడంతో పాటు కొత్తగా మరో బోరు ఏర్పాటు చేస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. కమ్యూనిటీహాల్‌కు, ఆరోగ్య ఉపకేంద్రానికి అదనంగా భవనాలను, యువతకు క్రీడా సామగ్రి, బస్తీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని అన్నారు.

జలమండలి, జీహెచ్‌ఎంసీ ఏఈలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కార్పొరేటర్ కోరారు. అనంతరం స్థానికులు కార్పొరేటర్ స్వర్ణరాజును శాలువాతో సత్కరించారు.

ధరణి సమస్యల పరిష్కారమే లక్ష్యం : అదనపు కలెక్టర్

దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

శామీర్‌పేట, మార్చి 1: ధరణి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్‌ను కొనసాగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రారంభించిన ధరణి సమస్యలపై ప్రత్యేక దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ స్పెషల్ డ్రైవ్‌లో ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈస్పెషల్ డ్రైవ్‌ను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాసీల్దార్ యాదిగిరిరెడ్డి, డీటీ ప్రసన్న, సీనియర్ అసిస్టెంట్ సుమలత, ఆర్ఐ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఆర్‌సీఎంలో రక్తదాన శిబిరం

మేడ్చల్, మార్చి 1 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్(సాక్), లయన్స్ క్లబ్, ఎంఎన్‌జే ప్రభుత్వ క్యాన్సర్ దవాఖాన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి భూపాల్ రెడ్డి, కోశాధికారి శ్రీశైలంరెడ్డి, జీఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఎండీ సుమన్‌రెడ్డి,సాక్ డీన్ రామదాసు, కన్వీనర్ శైలజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విలువలు నేర్పాలి

మేడ్చల్, మార్చి 1: పాఠశాలల్లో విద్యార్థులకు విలువలు నేర్పాలని సుధాకర్ రెడ్డి బలగం ఫేం కొమురయ్య అన్నారు. మేడ్చల్ పట్టణంలోని న్యూలిటిల్ లిల్లీ హైస్కూల్‌లో కరస్పాండెంట్ మంజులా ప్రకాశ్ ఆధ్వర్యంలో 'స్ఫూర్తి' నినాదంతో పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, ఎంఈవవో వసంతకుమారి, యాజమాన్య కమిటీ సభ్యులు సాయికిరణ్, సాయిదీప్, మౌనిక, ప్రిన్సిపాల్ శాంతి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'భవన్స్'లో త్యాగరాజ ఆరాధన మహోత్సవం

ఆరాధన మహోత్సవాల్లో పాల్గొన్న గాయకులు

నేరేడ్‌మెట్, మార్చి 1: సైనిక్ పురి భవన్స్ వివేకానంద కళాశాలలో శుక్రవారం త్యాగరాజ ఆరాధన మహోత్సవం జరిగింది. ఈ మహోత్సవానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎస్‌విఆర్‌కే. చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగరాజ స్వామి కీర్తిని, కర్నాటక సంగీతాన్ని వ్యాప్తి చేయడమే త్యాగరాజ ఆరాధన మహోత్సవ ప్రధాన లక్ష్యమన్నారు.

త్యాగరాజు జీవితాన్ని ఆయన చేసిన పరోపకార కార్యాలను వివరిస్తూ స్ఫూర్తిదాయకమైనవని తెలిపారు. అనంతరం 30మంది గాయకులు, 2 ఫ్లూటిస్టులు, 1 తబలా ప్లేయర్, 1 హార్మోనిస్టులకు బహుమతులను అందజేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్, మార్చి1: బోడుప్పల్ నగరపాలక సంస్థ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం నగర 27వ డివిజన్ పరిధిలోని యాదవబస్తీ శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.20లక్షల నిధులతో చేపట్టనున్న స్థానిక కార్పొరేటర్ బందారం అంజలిదేవి శ్రీధర్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బంగారి, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాంపల్లిదాయరలో నేడు విద్యుత్ కోత

కీసర, మార్చి 1: మండలంలోని రాంపల్లి దాయర సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ మరమ్మతుల వల్ల సబ్‌స్టేషన్ 33 కేవీ, 11కేవీ పరిధిలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నామని, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 33 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల వల్ల కీసర, పొలాలు, రైస్ మిల్లర్స్‌కు విద్యుత్‌ను నిలిపివేస్తున్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

ఉప్పల్, మార్చి 1: నాచారంలోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ కె.నవనీత రావు, మేనేజింగ్ డైరెక్టర్ కె.నవీన్‌కుమార్ హాజరైనారు. విద్యార్థులకు ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ అకాడమిక్స్ డా.పవన్ కె. సాంబ, కోర్ హెడ్ ఆపరేషన్స్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.సుమ మీనన్, వైస్ ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

కీసర, మార్చి 1: కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నాయకులు జంగయ్యాదవ్‌ను శుక్రవారం కలిసి ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ ఈఓ నరేందర్ ఆహ్వాన పత్రికను అందజేశారు.

కమిషనర్‌కు మేయర్ శుభాకాంక్షలు

జవహర్‌నగర్, మార్చి 1: కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డిని మేయర్ మేకల కావ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సంగీతారాజశేఖర్‌రెడ్డి, ఆశాకుమారి, సతీష్‌కుమార్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్‌రామ్, నాయకులు వెంకన్న,సుధాకర్‌చారి, మహేశ్,ఎల్లస్వామి, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 1: ఇంటర్ పరీక్షలు శుక్రవారం సజావుగా జరిగాయి. మూడో రోజు ఇంటర్ పరీక్షలకు 67,306 మంది విద్యార్థులకు 65,935 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు తెలిపారు..

రేపు ఆస్తిపన్ను పరిష్కార వేదిక

ఉప్పల్, మార్చి 1: ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఆస్తిపన్ను చెల్లింపుదారుల కోసం ప్రతి ఆదివారం ఆస్తి పన్ను పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. ఈనెల 3న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

డబుల్‌పూర్‌లో చోరీ

మేడ్చల్, మార్చి 1: మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డబుల్‌పూర్ గ్రామంలో గురువారం రాత్రి రెండు దుకాణాల్లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...డబుల్‌పూర్ గ్రామంలోని తిరుమల వైన్స్‌షాపుతో పాటు హార్డ్‌వేర్ షాపుతో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. షాపులకు ఉన్న షట్టర్ తాళాలను పగులగొట్టి, లోనికి చొరవ బడ్డారు. రెండు షాపుల్లో కలిసి దాదాపు రూ.70వేల విలువ చేసే సొత్తు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. దుండగులు తమను గుర్తించకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు డీవీఆర్‌ను తస్కరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బడ్జెట్‌కు పాలకవర్గాల ఆమోదం

● పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బడ్జెట్ సమావేశాలు

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశం

పీర్జాదిగూడ, మార్చి 1: పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం మేయర్ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సర అంచనా బడ్జెట్, సవరించిన బడ్జెట్ అంచనాలపై సర్వసభ్య సమావేశం జరిగింది. దాదాపు రూ. 57 కోట్లతో వార్షిక బడ్జెట్ కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఎల్ఆర్ఎస్ నిధులు, వివిధ రకాల ట్యాక్స్‌లు, ఫీజులు రూపంగా వచ్చిన వాటితో వివిధ రకాల అభివృద్ధి పనులకు బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. పూర్తి స్థాయి సమావేశంలో గతంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఈ సంవత్సరం జరిగే అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా నగర పరిధిలో ప్రజలకు అవసరమైన తాగునీరు, సీసీరోడ్లు, భూగర్భ డ్రైనేజీ,విద్యుత్ ఇతర సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో పెరుగుతున్న కాలుష్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం, బర్తరన్ బ్యాంక్‌ను కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జంతు జనన నియంత్రణ, వీధికుక్కల కోసం యాంటీ రెబిస్ టీకాలు ఇచ్చేందుకు బ్లూక్రాస్ సంస్థతో ఒప్పందం, కుక్కల బెడదకు శాశ్వత చర్యలు, తాగునీటి సమస్య లేకుండా రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టినట్లు, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు సూచించారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పీర్జాగూడ నుంచి కాచవానిసింగారం వరకు నాలుగులైన్ల రోడ్డు నిర్మాణం, రూ.110 కోట్లతో చేపడుతన్న స్ట్రాం వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులు,మినీ ట్యాంక్ బండ్ చుట్టూ వాకింగ్ ట్రాక్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధుకుల మంజూరుకు ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేయాలని నిర్ణయించామని తెలిపారు. పీర్జాదిగూడ కార్పొరేషన్‌ను మోడల్ సిటీగా మార్చాలనే లక్ష్యంతో ప్రజలకు పారదర్శక పాలన అందిస్తున్నామని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, హెచ్‌ఎండబ్ల్యూ అధికారులు,అధికారులు పాల్గొన్నారు.

'నాగారం' అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తా..

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామని చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు రాజీవ్‌నగర్‌లో రూ.10 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులను చైర్మన్ శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్, కౌన్సిలర్ మల్లేశ్ యాదవ్, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా నాగారంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసి కార్యక్రమాన్ని చైర్మన్ చంద్రారెడ్డి ప్రారంభించారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి బడ్జెట్ ఆమోదం

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-2025 ఆర్థిక సంవత్సరంలో అంచనా రూ.20.96 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ తీర్మానం చేసి సభ్యులు ఆమోదించారు. అదేవిధంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో మున్సిపల్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, శానిటేషన్, వీధి దీపాల మరమ్మతులు, కార్యాలయ నిర్వహణ, విద్యుత్ చార్జీలు, నీటి నిర్వహణ తదితర పనుల కోసం ఖర్చు చేయుటకు సభ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాలరాజ్, పెంటయ్య, హేమంత్‌రెడ్డి, వీణ, హంసరాణి, కోఆప్షన్ సభ్యులు జయశ్రీ, దేవేందర్, షహనాబేగం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం : చైర్మన్ రాజేశ్వర్‌రావు

శామీర్‌పేట: తూంకుంట మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యమని మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు అన్నారు. మున్సిపాలిటీలో శుక్రవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మున్సిపాలిటీలోని 16 వార్డుల్లో, వెనుకబడి, మైనార్టీ, పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ, కరెంటు బిల్లులు, 10 శాతం నిధులలను హరితహారానికి కేటాయింపు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు 2024-25 ఆర్థిక సంవత్సర అంచనా బడ్జెట్ రూ 27కోట్లను ప్రతిపాదించామన్నారు. అదే విధంగా దేవరయాంజాల్‌లో ఆలయ భూములు, అక్రమ నిర్మాణాలు, రాజీవ్ రహదారి పక్కనే ఉన్న డంపింగ్ యార్డు, తదితర అ